# వృత్తి విద్యా కోర్సులతో బంగారు భవిష్యత్

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

కళాశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల తదితరులు

కమాన్‌చౌరస్తా, మార్చి 30 : వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థుల భవిష్యత్ బంగారం మ యమవు తుందని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచించారు. కరీంనగర్ కార్పొరే షన్ పరిధిలోని అలుగునూర్‌లో రేయాన్స్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలని మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయ ణతో కలిసి ఆయన ప్రారంభిం చారు. అనంతరం కాలేజీలో ఉన్న అధునాతన సదుపాయాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అం దించి, విద్య పూర్త యిన అనంతరం ఉపాధి అవకా శాలు కల్పించేలా కృషి చేయాలని యజమా న్యానికి సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ మహేందర్, ప్రిన్సిపాల్ అనూష్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో ఇది రెండో బ్రాంచ్ అని, ఒకటి నిజామాబాదులో ఉంద ని తెలిపారు. అదేవిధంగా కాలేజీలో అధునా తనమైన ల్యాబ్ కలిగి ఉన్నట్టు తెలిపారు. వి ద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు అంతర్జా తీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించి నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సల్ల శారద- రవీందర్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, నాయకులు తోట కోటేశ్వర్ పటేల్ కళా శాల సిబ్బంది పాల్గొన్నారు.

### మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విద్యానగర్, మార్చి 30 : విద్యానగర్ ము న్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కొని ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు క నకం అమర్ బాబు పటేల్ మాట్లా డుతూ, విద్యానగర్ మున్నూరు కాపు సంఘం క్యా లెండర్‌ను ఉగాది పురస్కరించుకొని గంగుల కమలాకర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించామని, అదేవిధంగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, మున్నూరు కాపు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, చేతుల మీ దుగా వారి వారి క్యాంపు కార్యాల యాల్లో క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు సంఘ అధ్య క్షుడు కనకం అమర్ బాబు, సంఘం ప్రధాన కార్యదర్శి అట్టెపెల్లి శ్రీనివాస్, కోశాధికారి ఐల రామ్మోహన్, గౌరవ అధ్యక్షుడు బోనాల నరసయ్య, అనీల్ , ఉప్పు శ్రీనివాస్, రాచ మల్ల తిరుపతి, ఉప్పు జలపతి, సం ఘం బాధ్యులు, నరేందర్ పటేల్, శ్రీనివాస్, సాన కార్తీక్, శ్రీనివాస్, ప్రకాశ్, ముప్పిడి సునీల్ ఉన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హరిశంకర్

తిమ్మాపూర్ రూరల్ : నిత్యావసరాలు అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

గంగాధర: ముస్లింలకు నిత్యావసరాలు అందజేస్తున్న జయపాల్‌రెడ్డి మిత్రమండలి సభ్యులు

# ముస్లింలకు నిత్యావసరాలు పంపిణీ

తిమ్మాపూర్ రూరల్, మార్చి 30 : రంజాన్ సందర్భంగా ముస్లింలకు నుస్తులాపూర్‌లో మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు రావుల రమేశ్ 'రమేశ్ అన్న కానుక' పేరుతో ముస్లిం మహిళకు చీరెలు, నిత్యావ సరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభు త్వం హయాంలో ముస్లింలకు రంజాన్ తో ఫాను అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ముస్లింలకు కానుకను ఇవ్వడం లేద ని, బీఆర్ఎస్ పక్షాన నుస్తులాపూర్ ముస్లిం లకు తాను కానుకలను అందించినట్లు తెలి పారు. బీఆర్ఎస్ నాయకులు నూనె సురే శ్, వంగల శ్రీనివాసరెడ్డి, అనిల్, దాడి మొండయ్య, అజ్జు భాయ్, అఫ్రోజ్ మో యిన్, ఖాసీం, రఫీ పాల్గొన్నారు.

గంగాధర, మార్చి 30 : మండలంలోని మంగపేట పంచాయతీ పరిధిలోని తుర్కా శినగర్‌లో రంజాన్ సందర్భంగా 50 మం దికి ముస్లిం కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు కొత్త జయపాల్‌రెడ్డి నెలకు సరి పడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశా రు. ఆదివారం మంగపేట పంచాయతీ వద్ద కొత్త జయపాల్‌రెడ్డి మిత్ర మండలి స భ్యులు ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మజీద్ అధ్యక్షుడు సయ్యద్ ఇమా మ్ మ ట్లాడుతూ, రంజాన్ సందర్భంగా ము స్లిం లకు నిత్యావసర సరుకులు పంపిం చి కొత్త జయపాల్‌రెడ్డి తన గొప్ప మనసును చాటు కున్నారని కొనియాడారు. గత పది రోజుల క్రితం రూ. 30 వేలతో మసీద్‌కు సౌండ్ సిస్టంను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. జయపాల్‌రెడ్డికి మసీద్ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. మిత్రమండలి సభ్యులు విజేందర్‌రెడ్డి, మేచినేని నవీన్ రావు, రాజిరెడ్డి, పొన్నం పరశురాములు, భైరి గంగారెడ్డి, పెంచాల మల్లేశం, రాసూరి సంజీవ్, వైద భరత్, లింగయ్య, నట్ట హన్మంతు, నర్సింహారెడ్డి, శేఖర్, మజీద్ సభ్యులు షేక్ కాసీం, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ కరీం, సయ్యద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకింది

- కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్
- ప్రజలందరికీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు

విద్యానగర్, మార్చి 30: కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకిందని.. కాంట్రాక్టుల దగ్గర నుంచి పెండింగ్ బిల్లుల వరకు ప్రతిదాంట్లోనూ కమీషన్లు ఇవ్వనిదే పని చేయడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ కరప్షన్ వైరస్ బారి నుంచి ప్రజలను కాపాడుకుంటామని.. పోరాటాలనే వ్యాక్సిన్‌గా కాంగ్రెస్ అవినీతిపై యుద్ధం చేయబోతున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రపంచ ప్రజలందరికీ శుభాలు కలిగించాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రజలందరికీ సమృద్ధిగా ఆదాయం పెరగాలని, సుఖసంతో షాలతో గడపా లని కోరుకుంటున్నట్లు తెలిపారు.

### 'విశ్వావసు ఉషస్సులు' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కమాన్‌చౌరస్తా, మార్చి 30 : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కవి, భాషోపా ధ్యాయుడు కేవీ గోపాలాచార్య రచించిన 'విశ్వావసు ఉషస్సులు' పుస్తకాన్ని ఆదివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని తమ స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి రచయిత విమర్శలు డాక్టర్ అమృతలత జీవన సాఫల్య పురస్కార గ్రహీత దాస్యం సేనాధిపతి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. విశ్వావసు ఉగాది ప్రజల జీవితాల్లో ఉషస్సులు నింపాలని, కొంగొత్త ఆశలతో మానవాళికి శుభాలను చేకూ ర్చాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించా లని, అందరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఇక్కడ భవానీ సాహిత్య వేదిక నిర్వాహకుడు వైరాగ్యం ప్రభాకర్, కవులు ఉమాపతి, రాజన్న తదితరులున్నారు.

### పురస్కారాలు అందుకున్న అర్చకులు

కమాన్‌చౌరస్తా, మార్చి 30 : జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు అర్చకులు ఉగాది సంద ర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వ ర్వంలో రాష్ట్రస్థాయి పండిత పురస్కారాలు అందుకున్నారు. మంకమ్మతోట వేంకటేశ్వ రాలయ అర్చకుడు జిల్లా అర్చక ఉద్యోగ సంఘ ఉపాధ్యక్షుడు పీచర నరసింహాచార్య పంచరాత్ర ఆగమ విభాగంలో, కొత్తపల్లి ఆసిఫ్‌నగర్ భక్తాంజనేయ స్వామి ఆలయ డీడీ ఎన్ అర్చకుడు పాటిమెట్ల శివప్రసాద్ వీరశైవాగమ విభాగంలో దేవాదాయశాఖ అధి కారుల చేతుల మీదుగా పురస్కారాలు స్వీకరించారు. వారికి జిల్లా అర్చకులు, పండి తులు, ఆధ్యాత్మిక, ధార్మిక, పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు అభినందనలు తెలిపారు.

### సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

చొప్పదండి, మార్చి 30 : ప్రభుత్వం సోమవారం నుంచి రేషన్ షాపుల్లో ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం మండలకేం ద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేశ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ -భూమారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి హుజూరాబాద్‌లో బీసీ ఆజాదీ ఫెడరేషన్ నిరవధిక దీక్ష

**బీసీ ఆజాదీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భాస్కర్**

హుజూరాబాద్ టౌన్, మార్చి 30 : పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఆమో దించాలని ఢిల్లీలో ఏప్రిల్ ఒకటిన బీసీ ఆజాదీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న ఆమరణ దీక్షకు మద్ద తుగా అదే రోజు నుంచి హుజూరాబాద్‌లో బీసీ ఆజాదీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్ష చేపట్టనున్నట్లు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్ తెలిపారు. పట్ట ణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖాన ఎదుట ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఢిల్లీలో చేపట్టే ఆమరణ దీక్షకు సంబంధిం చిన పోస్టర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కుడికాల భాస్కర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కుల గణన చేప ట్టాలని, తెలంగాణ బీసీ బిల్లును పార్లమెం ట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చా లని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో బీసీ ఆజాదీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్య క్షుడు జక్కని సంజయ్ కుమార్ ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. బీసీ ఆజాదీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గాజవెల్లి మనోహర్, ఇప్పకా యల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ ఆజాదీఫెడరేషన్ నాయకులు

చలివేంద్రం ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ నాగరాజు

### చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

చొప్పదండి, మార్చి 30 : వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. ఆదివారం చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పట్టణానికి చెందిన ఎస్బీఐ బ్యాంక్ క్లర్క్ పిట్టల అనూష తన తండ్రి లచ్చయ్య, నానమ్మ తాతయ్య వెంకటయ్య - లక్ష్మి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఎస్బీఐ బ్యాంక్ క్లర్క్ కల్పన, అనుష కుటుంబ సభ్యులు రాజలక్ష్మి, మధు, రాజు, నాగరాజు, కొలిమికుంట మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దెల్లి శ్రీను పాల్గొన్నారు.

### అనాథ బాలలకు దుస్తుల పితరణ

జమ్మికుంట (హుజూరాబాద్ టౌన్), మార్చి 30: జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథ బాలల ఆశ్రమంలోని బాలలకు సామా జిక కార్యకర్త, బీఆర్ఎస్ నాయకుడు వర్ధినేని రవీందర్ రావు దుస్తులు, నిత్యావసరాలు వితరణ చేసి, ఉదారత చాటుకున్నారు. అనాథ బాలల పుట్టినరోజు సందర్భంగా సహాయం చేయడం సంతోషంగా ఉందని రవీందర్ రావు అన్నారు. అలాగే, బాలల కోసం ప్రతి ఒక్కరూ తోచినంత సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి లక్ష్మి, అనాథ ఆశ్రమం నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు దుస్తులు అందజేస్తున్న రవీందర్ రావు దంపతులు

### ఎస్సారెస్పీ కెనాల్‌లో గల్లంతైన చిన్నారి మృతి

రామగిరి, మార్చి 30: మండలంలోని లొంకకేసారం గ్రామ శివారులో గల ఎస్సా రెస్పీ కెనాల్‌లో పడి గల్లంతైన రెండేళ్ల చిన్నారి మృతి విషాదాంతంగా మిగిలింది. పండుగ పూట ఆ కుటుంబంలో విషాదం నింపింది. ఆదివారం ఉదయం కెనాల్‌లో మృతదేహం లభ్యమైంది. శనివారం మధ్యాహ్నం ఎస్సారెస్పీ కెనాల్ రోడ్డువైన ఆడుకుంటూ దాస్ గెల్లి (2) అనే చిన్నారి ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడిపోయింది. శనివారం రాత్రి కెనాల్‌లో నీటి విడుదలను నిలిపివేసి వెతికినా దొరకలేదు. తిరిగి ఆది వారం ఉదయం సహాయక చర్యలు కొనసా గిస్తుండగా కెనాల్‌లో ప్రమాదం జరిగిన స్థలం నుంచి సుమారు 700 మీటర్ల దూరంలో మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

### విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

ఓదెల, మార్చి 30: ఓదెల మండల కేం ద్రానికి చెందిన బుద్దె కుమారస్వామి రైతుకు చెందిన ఎద్దు ఆదివారం మధ్యాహ్నం విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. వ్యవసాయ భూముల వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కిందకు ఉండడం వల్ల ఎద్దు ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో షాక్‌కు గురై అక్కడి క్కడే మృతి చెందింది. దీంతో రూ. 50వేల వరకు నష్టం జరిగినట్లు రైతు పేర్కొన్నాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎద్దు మృతి చెందినట్లు ఆరోపించారు. అనేక మార్లు విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్న ట్రాన్స్‌కో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు వద్ద రక్షణ చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### మన్నెంపల్లిలో ఇఫ్తార్ విందు

తిమ్మాపూర్ రూరల్, మార్చి 30 : మండలంలోని మన్నెంపల్లిలో ముస్లింలకు బీఆ ర్ఎస్ సీనియర్ నాయకుడు గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఇఫ్తార్ విందును ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కుల, మత బేధా భిప్రాయాలు లేకుండా అందరూ సమానమే అని సమాజంలో అందరూ ఒకటేనన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండీ మహమ్మద్, ఎండీ కమ్రుద్దీన్, అహ్మద్ హుస్సేన్, అబ్బాస్, బషీర్, కాజా మియా, నాయకులు నాంపల్లి శంకర్, నార్ల అశోక్, కొలిపాక రాజమౌళి, గుర్రం జగదీశ్, సుధగోని సదయ్య పాల్గొన్నారు.

### కొవ్వొత్తులతో పాస్టర్ ప్రవీణ్‌కు నివాళి

శంకరపట్నం, మార్చి 30 : మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఫాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నివాళులర్పించారు. ఇటీవల పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన మృతికి సంతాపసూచకంగా ఆదివారం రాత్రి మండలానికి చెందిన ఫాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. ఇక్కడ మండలానికి చెందిన పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

### దారుసలాంలో ప్రత్యేక ప్రార్థనలు

కలెక్టరేట్, మార్చి 30 : రంజాన్ పండుగను పురస్కరించుకుని నగరంలోని దారుస లాంలో ముస్లింలు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంఐఎం నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక దువా చేపట్టారు. ఈ సందర్భంగా ఆపార్టీ నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ, ఎంఐఎం మాజీ అధ్య క్షుడు, మాజీ ఎంపీ సలావుద్దీన్ ఓవైసీ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన స్ఫూర్తితో నగరంలో మైనార్టీలకు ఎంఐఎం కార్యకర్తలు సేవలందించాలని ఉద్బో దించారు. బర్కత్ అలీ, హఫిజ్ మొయిజుద్దిన్ ఖాద్రీయూసుఫ్, అతిన,ఇబ్రహీం, అలీ బాబా, అబ్దుల్లాఖాన్, సాజిద్, అన్వర్‌ఖాన్, బాస్, అబ్బాస్ పాల్గొన్నారు.

### కోదండరామాలయంలో ఎమ్మెల్యే పూజలు

మానకొండూర్ రూరల్, మార్చి 30: మండలం కొండపల్కల గ్రామంలోని కోదండ రామాలయంలో ఆదివారం తెలుగు సంవత్సరం వసునామ ఉగాది పర్వదినం సంద ర్భంగా ఆలయ అర్చకుడు నమిలికొండ రఘురామాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వ హించి, ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ప్రహరీ నిర్మాణానికి తన వంతు నిధులను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**బెజ్జంకికి వ్యవసాయ కళాశాల మంజూరు..**

కొండపల్కల పంచాంగ శ్రవణం అనంతరం ఆలయ ప్రాంగణంలో మీడియా సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దసరా పండుగ నాడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, నేడు ఉగాది రోజున బెజ్జం కిలో వ్యవసాయ కళాశాల మంజూరైట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ కళాశాల జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళాశాల మంజూరైనట్లు మార్చి 28న రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో మంజూరైన కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, గడ్డం మార్కండేయులు, మడుపు ప్రేమ్ కుమార్, నాగిశెట్టి రాజయ్య, మాడ తిరుపతి రెడ్డి, వీరస్వామి, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎడ్ల బండ్ల జాతర

గోపాల్‌పూర్‌లో మల్లన్న ఎడ్లబండ్ల జాతరలో భక్తులు

కరీంనగర్ రూరల్, మార్చి 30 : గోపాల్‌పూర్‌లో రైతులు గ్రామంలోని జిలుగుల మల్లి కార్జున స్వామి ఆలయంలో ఎడ్ల బండ్ల జాతర ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉగాది పురస్కరించుకొని ఏటా మల్లికార్జున స్వామి పట్నాలు వేసి, నగునూర్‌కు చెందిన సాయిల శివయ్య, ఒగ్గు పూజారులు, గ్రామంలో వాడవాడకు టీమ్‌లుగా మారి ఒగ్గు డప్పు చప్పుళ్లతో గ్రామంలోని ఎడ్లబండ్లను తీసుకెళ్లారు. గ్రామస్తులు మంగళ హారతులు పట్టారు. మల్లికార్జున ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ తిరిగి, ప్రత్యేక పూజలు చేశారు. ఒగ్గు పూజారులు, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

**మొగ్దుంపూర్‌లో ఘనంగా రఘుపతి స్వామి..**

మొగ్దుంపూర్‌లో రఘుపతి స్వామి జాతర పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనం గా నిర్వహించారు. ఉగాది సందర్భంగా రఘుపతి స్వామికి భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ సర్పంచ్ నర్సయ్య, కరీంనగర్ మాజీ వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి యాదవ్, ఎంపీ టీసీ పుష్ప, దుర్శేడ్ సింగిల్ విండో డైరెక్టర్ రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### యాదవులు అన్నిరంగాల్లో ముందుండాలి

పెద్దపల్లి రూరల్, మార్చి 30: సమాజంలో నిలదొక్కుకోవాలంటే యాదవులు అన్ని అన్ని రంగాల్లో ముందుండాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్ అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవానికి ఆయన హాజరయ్యారు. మొదటి సారిగా జిల్లాకు వచ్చిన ఆయనను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఘనంగా సన్మానించారు. అంతకు ముందు శ్రీ కృష్ణుడి విగ్రహం వద్ద వేదపండితుడు శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చింతల రవీంద్రనాథ్ యాదవ్ మాట్లా డారు. జిల్లాలో యాదవ సామాజిక వర్గం బలంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో కనీసం ఒక ఎమ్మెల్యే స్థానం అయినా దక్కించుకునేలా ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేయాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి అతిథులు ఉగాది పురస్కారాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జేకే శేఖర్ యాదవ్, మహేందర్ నాథ్ యాదవ్, పోచబోయిన శ్రీహరియాదవ్, గంట రాము లు యాదవ్, కన్నెబోయిన ఓదెలు యాదవ్, మేకల మల్లేశం యాదవ్, మారం తిరుపతి యాదవ్, వేల్పుల నాగరాజు యాదవ్, శిలారపు పర్వతాలు చెల్కల జితేం దర్ యాదవ్, నాగరాజు యాదవ్, రాజేశం యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వావసు నామ ఉగాది వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పంచాంగ శ్రవణాలు
- పాల్గొన్న భక్తులు

కమాన్‌చౌరస్తా : పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్



శంకరపట్నం: పంచాంగ శ్రవణంలో భక్తులు

కమాన్‌చౌరస్తా, మార్చి 30 : ఉగాది పర్వదినాన్ని పుర స్కరించుకొని ఆదివారం నగరంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని వేద పండితులు పంచాం గం పఠించి, రాశుల ఫలితాలు వివరించారు. నగరంలోని అన్ని దేవాలయాల్లో, కాలనీల్లో పంచాంగ శ్రవణాన్ని పఠిం చారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. దేవాలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అర్చ నలు, అభిషేకాలు, సహస్రనా మార్చన, హోమాల వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా, ఆలయా లన్ని భక్తులతో కిటకిటలాడాయి. జిల్లా కేంద్రంలోని 6వ డివిజన్ యజ్ఞ వరహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, పంచాంగ శ్రవణంలో మాజీ మంత్రి కరీంనగర్ శాస న సభ్యుడు గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు యజ్ఞ వరహస్వామి ఆలయ కులపతి శ్రీ భాష్యం వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వుచ్చిడి మోహన్ రెడ్డి, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోల మాలతి సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గందె మహేశ్, బోనా ల శ్రీకాంత్, ఒంటెల సత్యనారాయణరెడ్డి, ఐజేందర్ యా దవ్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, ఒడ్నాల రాజు, నారదాసు వసంత్ రావు, కలర్ సత్తన్న, ఆలయ కమిటీ బాధ్యులు సాయిని నరేం దర్, రాజి- వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

చొప్పదండి, మార్చి30 : శ్రీ విశ్వావసు నామ సంవ త్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో పోలోజు చరణాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం పంచాంగ శ్రవణం నిర్వహించి, భక్తులకు ఈ సంవత్సర కాలంలో జరగబో యో మంచి, చెడులు, స్థితి గతులను తెలియజేశారు. ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేశ్, ప్రధా న కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, సభ్యులు బొడిగె వెంకన్న, ఎలి గేటి రాములు, గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, నలుమాచు రామకృష్ణ, కత్తి రమేశ్, వెల్మ విజేందర్ రెడ్డి, పుసాల భూమేశ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శంకరపట్నం, మార్చి 30: మండలంలోని కేశవపట్నం హనుమాన్ ఆలయంలో చక్రపాణి వెంకటాచార్యులు, కొత్త గట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో శేషం మురళీధ రాచార్యులు, ఇతర గ్రామాల్లో ఆయా గ్రామాల పురోహి తులు పంచాంగ పఠనం చేశారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

చిగురుమామిడి, మార్చి 30: మండలంలో అన్ని గ్రామాల్లో గ్రామస్తులు ఉదయం దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజ చేశారు. చిగురుమామిడి, రేకొండ, బొమ్మన పల్లి, సుందరగిరి, రామంచ, నవాబ్ పేట, ముల్కనూరు తదితర గ్రామాల్లో భక్తులు ఆలయాల్లో పూజలు చేసి, పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.

వీణవంక: మండల కే